క్లుప్తంగా

కన్నుల పండువగా చెన్న కేశవ స్వామి కల్యాణం



స్వామి అమ్మవార్ల కల్యాణ క్రతువులో అర్చక స్వాములు

ఒంగోలు మెట్రో: ఒంగోలు కేశవస్వామిపేటలో వేంచేసియున్న ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానంలో మాఘమాసం గురువారం చిత్తా నక్షత్రం సందర్భంగా రాత్రి ఏడు గంటలకు ప్రసన్న చెన్నకేశవ స్వామి మాస కల్యాణం కనుల పండువగా జరిగింది. క్రతువులను వైభవంగా నిర్వహించారు.

కార్మిక శాఖ లైసెన్సు పొందాలి

ఒంగోలు సెంట్రల్: దుకాణదారులు, హోల్ సెల్ మర్చంట్స్ తప్పనిసరిగా కార్మిక శాఖలో రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని సహాయ కార్మిక కమిషనర్ కె. దుర్గా భవాని కోరారు. గడువు గురువారంతో ముగిసినా సరే ఇంకా ఎవరైనా ఉన్నట్లయితే ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు.

ఆలయ జీర్ణోద్ధర పూజలు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న మారం వెంకారెడ్డి

చీమకుర్తి: చీమకుర్తి గాంధీనగర్‌లోని శ్రీసీతా రామ లక్ష్మణ హనుమత్ సమేత కోదండరామ స్వామి ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ పరిశీలకుడు మారం వెంకారెడ్డి గురువారం పాల్గొని పూజలు చేశారు. స్వామివారి ఆశీర్వాదాలు స్వీకరించారు.

అందరికీ ఆరోగ్యం ప్రభుత్వ ధ్యేయం

ఒంగోలు రూరల్: అందరికీ కార్పొరేట్ స్థాయి వైద్య సౌకర్యం కల్పించడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని కరవది పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.వాణి అన్నారు. సర్వేరెడ్డిపాలెంలో ఫ్యామిలీ కాన్సెప్ట్ ప్రోగ్రాంను గురువారం ఉదయం ప్రారంభించారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ భూపాల్‌రెడ్డి అధ్యక్షతన కార్యదర్శి భాగ్యలక్ష్మి కన్వీనర్‌గా వ్యవహరించిన కార్యక్రమంలో వాణి మాట్లాడారు. ఈ శిబిరంలో 200 మందికిపైగా రోగులు చికిత్స పొందగా ఇదే సమయంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీపీ స్కూలును మెడికల్ ఆఫీసర్ సందర్శించారు.

హెడ్ కానిస్టేబుల్ దంపతులకు సన్మానం



హెడ్ కానిస్టేబుల్ దంపతులను సన్మానిస్తున్న ఎస్పీ పరమేశ్వర రెడ్డి, పోలీస్ అధికారులు

ఒంగోలు సబర్బన్: ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన ఎస్‌కే అహ్మద్ బాష దంపతులను ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ఘనంగా సన్మానించారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో గురువారం దంపతులను శాలువాతో సన్మానించారు. ఎస్పీ మాట్లాడుతూ 33 సంవత్సరాల పాటు పోలీస్ విభాగంలో విధులు నిర్వర్తించి సమాజానికి ఎంతో సేవలు అందించారని అహ్మద్ భాషాను కీర్తించారు. ఈ సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు.

సమస్యలన్నింటికీ పరిష్కారం



కబాడిపాలెంలో కోటిరత్నం,వెంకటకృష్ణ,రాజీవ్ తదితరులకు కండువా వేసి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి

ఒంగోలు: 'రెండు నెలలు కష్టపడండి.. అయిదేళ్లు మీకు అండగా ఉంటా' అని వైఎస్సార్‌సీపీ యువ నేత, శాసనసభ్యుడు బాలినేని శ్రీనివాసరెడ్డి తనయుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి అన్నారు. స్థానిక కబాడీపాలెం 13వ డివిజన్ కార్పొరేటర్ కొప్పెర్ల కమల, టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీచేసిన కనమాల కోటిరత్నం, వారి కుమారుడు వెంకట కృష్ణ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు భారీగా బాలినేని ప్రణీత్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముందుగా స్థానిక కర్నూల్ రోడ్డు వద్ద నుంచి కబాడీపాలెం జంక్షన్ వరకు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించగా ప్రణీత్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం కబాడీపాలెం జంక్షన్‌లో జరిగిన సభలో ప్రణీత్‌రెడ్డి మాట్లాడారు. వాస్తవానికి నిదర్శనంగా నిలుద్దామని, మోసపుచ్చే వ్యక్తులకు సరైన గుణపాఠం చెప్పేందుకు రెండు నెలలు పాటు కష్టపడాలన్నారు. ఆ తరువాత 5 సంవత్సరాలు మీకు నేను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మాజీ కౌన్సిలర్ కట్టా సుధాకర్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో అప్పటి మంత్రి రావెళ్ల కిషోర్‌బాబు నెల్లూరు బస్టాండులోని మున్సిపల్ ఓపెన్ ఆడిటోరియంలో అంబేడ్కర్ ఓపెన్ ఆడిటోరియం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తే దానిని అడ్డుకున్న వ్యక్తి దామచర్ల జనార్దన్ రావు అన్నారు.

మరో నాయకుడు రాజీవ్ మాట్లాడుతూ తాము నేడు పరాయి ఇంటి నుంచి సొంతింటికి చేరుతున్నామన్న ఆనందం నెలకొందన్నారు. కట్టా సుధాకర్, కట్టా రాజీవ్, కనమాల శెల్వరాజ్, ఊలా జాన్సన్, ఊలా సురేష్‌బాబు కనమాల సుధాకర్, కనమాల ఏసుదాస్, పానుగుపాటి కిషోర్, ఎద్దు బుజ్జి, కనమాల రాజనాల తదితరులు పార్టీలో చేరారు. 13వ డివిజన్ కార్పొరేటర్ కొప్పెర్ల కమల, డివిజన్ అధ్యక్షుడు మాసపల్లి సూర్య రాజేష్‌లు పార్టీలో చేరిన వారికి ధన్యవాదాలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు కటారి శంకర్, క్లస్టర్ ఇన్‌చార్జి బొమ్మినేని మురళి, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు చింతగుంట్ల సువర్ణ, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు పట్టరా బంగారం, కె. సాయి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు అంగలకుర్తి రవి పాల్గొన్నారు.



అకాడమీని ప్రారంభిస్తున్న బాలినేని, మేరుగు, కరణం, బూచేపల్లి

క్రికెట్ అకాడమీ ప్రారంభం

చీమకుర్తి: పేర్నమిట్టలో నూతనంగా ఏర్పాటు చేసిన మాక్స్ క్రికెట్ అకాడమీని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున, చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. అకాడమీ నిర్వాహకులు ఏ వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించిన అనంతరం బాలినేని, కరణం, మేరుగు మాట్లాడుతూ మెరుగైన క్రీడాకారులను తయారు చేసేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త పీ హనిమిరెడ్డి, సంతనూతలపాడు మండల కన్వీనర్ దుంపా చెంచి రెడ్డి, కత్తినేని శ్రీనివాసరెడ్డి, గోలి తిరుపతిరావు, నూకతోటి ఈశ్వరరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మిలిటరీ కాలనీలో వెల్లువెత్తిన అభిమానం



మిలటరీ కాలనీలో బాలినేని శచీదేవి, శ్రీకావ్య

ఒంగోలు: స్థానిక 33వ డివిజన్‌లోని మిలిటరీ కాలనీలో బాలినేని సతీమణి శచీదేవి, కోడలు శ్రీకావ్యలు ప్రారంభించిన 'మహిళలతో మమేకం-స్త్రీశక్తితో శచీదేవి' కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. గురువారం రాత్రి 33వ డివిజన్ కార్పొరేటర్ పెద్దిరెడ్డి నియంత కుమారి భాస్కరరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పందీటి జేమ్స్ ఆధ్వర్యంలో ఇంటింటి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శచీదేవి, శ్రీకావ్య మహిళలతో మమేకం అవుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. అక్కడికక్కడే సమస్యల పరిష్కారానికి పార్టీ నాయకులు తగు సూచనలు ఇస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో మరోమారు వాసన్నను గెలిపించేందుకు ముందుకు రావాలన్నారు. కోఆప్షన్ మెంబర్ రషీదా, షేక్ నాగూర్, మోదేపల్లి సుబ్బారెడ్డి, 33వ డివిజన్ నాయకులు నాగూర్, జయరామిరెడ్డి, కార్పొరేటర్లు తాడి కృష్ణలత, గోలి లక్ష్మీ కోటేశ్వరమ్మ, వేమూరి భవాని, నీలం రాజు సరోజ, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షురాలు తమ్మినేని మాధవి, ఆగ్రోస్ డైరెక్టర్ పురిణి ప్రభావతి, సాహిత్య అకాడమీ డైరెక్టర్ బొప్పరాజు జ్యోతి, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి బత్తుల మరియమ్మ, తూము పద్మ, అంజలి, కృష్ణవేణి, వెంకటరత్నం, కోటేశ్వరమ్మ, ట్రేడ్ యూనియన్ నగర అధ్యక్షులు గోవర్దన్ పాల్గొన్నారు.

ఉచిత విద్యకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

పెద్దారవీడు: మండలంలో ప్రైవేట్ పాఠశాలలో 2024–25 సంవత్సరానికి ఉచితంగా విద్యను అభ్యసించేందుకు 1వ తరగతిలో ప్రవేశించేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ 1,2 పి.శ్రీనివాసులు, ఎస్‌వీసీహెచ్ సుబ్రహ్మణ్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విద్యా హక్కు చట్టం 12 (1) సీ ప్రకారం ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం దారిద్ర్యరేఖకు దిగువనున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అనాథలు, విభిన్న ప్రతిభావంతులు (దివ్యాంగులు), హెచ్ఐవీ బాధిత పిల్లలకు ఉచితంగా విద్య అభ్యసించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. అర్హులైన పిల్లలు 1వ తరగతిలో అడ్మిషన్ కోసం మార్చి 5 నుంచి 25వ తేదీలోపు దరఖాస్తు ఆన్‌లైన్‌లో పెట్టుకోవచ్చని, ఆధార్ కార్డు, కులం, ఆదాయ ధ్రువీకరణ, రేషన్ కార్డు, ఫొటోలు తీసుకుని సమీపంలో ఉన్న సచివాలయం లేక మండల విద్యాశాఖ కార్యాలయంలో ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పూర్తి సమాచారం కోసం 18004258599 లేదా 14417 నంబర్లను సంప్రదించాలని కోరారు.

సునీత డయాబెటిక్ హాస్పిటల్ ప్రారంభం



హాస్పిటల్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు బాలినేని, కరణం, ఎంపీ మాగుంట

ఒంగోలు టౌన్: డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి నిర్వహణలో ఏర్పాటు చేసిన సునీత డయాబెటిక్ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి గురువారం ప్రారంభించారు. నగరంలోని బైపాస్ రోడ్డులో తాలుకా పోలీసు స్టేషన్ ఎదురుగా దీనిని నిర్మించారు. చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, దర్శి నియోజకవర్గ సమన్వయకర్త బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, యువనేత ప్రణీత్ రెడ్డి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్ నాయక్, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డి, డీసీహెచ్ఎస్ మూర్తి, డాక్టర్ తిరుమలరావు, డాక్టర్ మురళీధర్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు తమ్మినేని మాధవి, కార్పొరేటర్ గోలి లక్ష్మి కోటేశ్వరరమ్మ, తూము పద్మజ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు గోలి తిరుపతిరావు పాల్గొన్నారు.

ఆసరా చెక్కుల పంపిణీకి అంతా సిద్ధం

కొత్తపట్నం: వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన విధంగా డ్వాక్రా మహిళలు ఎంత రుణం తీసుకున్నారో అంత రుణమాఫీ చేశారు. మండలంలో 1,211 గ్రూపులుగాను 12,035 మంది సభ్యులున్నారు. వైఎస్సార్ ఆసరా మొదటి ఏడాది రూ. 9,43,54,403 చొప్పున నాలుగో ఏడాదిలో రూ.37,74,76,228 వారి అకౌంట్‌లో జమచేశారు. నాలుగో విడత వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయం వెనుక వైఎస్సార్ క్రీడా ప్రాంగణంలో శుక్రవారం చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగనుంది. మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు ఎంపీగా పోటీ చేయనున్న అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ముఖ్య అధికారులు, నాయకులు హాజరుకానున్నారు. విజయవంతం చేయాలని ఏపీఎం రజియా సుల్తాన్ బేగం తెలిపారు. మాజీ ఎంపీపీ వాయల మోహన్‌రావు, చెరుకూరి వీరరాఘవరావు, తంబి కాంతారావు ఏర్పాట్లు చేయిస్తున్నారు.

అన్నప్రసాదాలయం ప్రారంభం

కొత్తపట్నం: కొత్తపట్నంలో సాయిబాబా అన్నప్రసాదాలయాన్ని గురువారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కూరపాటి ప్రకాశ్‌రావు అధ్యక్షత వహించారు. శచీదేవి మాట్లాడుతూ సాయిబాబా అంటే తమకు ఎంతో భక్తి అని, అందుకే ఈ గుడికి ఏమి కావాలో మీరు అడగగానే బాలినేని శ్రీనివాసరెడ్డి ఇవ్వటం జరిగిందన్నారు. గ్రానైట్ కోసం రూ.3.50 లక్షలు ఇచ్చినట్లు చెప్పారు. గ్రానైట్ వేయటానికి కూలీ కోసం రూ.1.71 లక్షలు వెంటనే ఇచ్చామన్నారు. ప్రకాశ్‌రావు మాట్లాడుతూ ఇక్కడ సాయిబాబా గుడి, కల్యాణ మండపం ఏర్పడిందంటే అది బాలినేని శ్రీనివాసరెడ్డి సహకారం అన్నారు. అనంతరం శచీదేవి, మాజీ ఎంపీపీ వాయల మోహన్‌రావు, చెరుకూరి వీరరాఘవరావు, తంబి కాంతారావు, కట్టా శేఖర్‌బాబు, వ్యవసాయ సొసైటీ అధ్యక్షుడు నాటారు తిరుపతిరెడ్డి శాలువాలతో సన్మానించారు. ముట్టే కోటేశ్వరరావు, పొత్తూరి కుమార్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగ సంఘ ఎన్నికలకు నోటిఫికేషన్

ఒంగోలు టౌన్: ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ జిల్లా శాఖ ఎన్నికలకు సంబంధించి ఎలక్షన్ అధికారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, కార్యదర్శితో పాటుగా మొత్తం 14 రకాల పదవులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మూడు సంవత్సరముల కాలపరిమితి కలిగిన ఈ పదవులకు మార్చి 3న జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10 నుంచి 10.30 వరకు నామినేషన్ పత్రాల జారీ, పరిశీలన, తుది జాబితా ప్రకటన, అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు ఎన్నికలు, 4 గంటలకు ఓట్ల లెక్కింపు, విజేతల ప్రకటన ఉంటుందని వివరించారు.

సహకార కేంద్ర బ్యాంకు శాఖ ప్రారంభం

తర్లుపాడు: మండల కేంద్రమైన తర్లుపాడులో గురువారం నూతన సహకార కేంద్ర బ్యాంకును ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ వెన్నా ఇందిర హనుమారెడ్డి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మండలంలోని రైతులకు బ్యాంకు చేదోడుగా నిలుస్తుందని తెలిపారు. ఇతర బ్యాంకుల మాదిరిగానే రైతులకు తక్కువ వడ్డీకే వ్యవసాయ రుణాలు, గోల్డు లోన్లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రామిరెడ్డి, డైరెక్టర్లు సత్యనారాయణరెడ్డి, పోటు గురవయ్య, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

మూడు వరిగడ్డి వాములు దగ్ధం

మార్కాపురం: మార్కాపురం పట్టణ శివారులోని కొండారెడ్డి కాలనీలో గురువారం ఉదయం 3 గడ్డి వాములు అగ్నికి ఆహుతయ్యాయి. మార్కాపురం అగ్నిమాపక శాఖ సిబ్బంది హుటాహుటిన వెళ్లి మంటలను అదుపుచేశారు. 1.50 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు డి.కోటిరెడ్డి, ఎం.శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరెడ్డి చెప్పారు.

మార్చి 31 వరకు 30 పోలీస్ యాక్టు

ఒంగోలు సబర్బన్: శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఒంగోలు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్టు అమలు చేస్తున్నట్లు ఒంగోలు డీఎస్పీ ఎం.కిషోర్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం విడుదల చేసిన ప్రకటనలో మార్చి 1 నుంచి 31వ తేదీ వరకు అమలు ఉంటుందన్నారు. ఒంగోలు డీఎస్పీ అనుమతి లేకుండా ప్రజా సంఘాలు, యూనియన్లు, రాజకీయ పార్టీలు సభలు, సమావేశాలు, ర్యాలీలు, నిరసనలు, ధర్నాలు చేపట్టరాదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించారు. శుభకార్యాలు, అశుభ కార్యాలయాలకు సంబంధించిన ప్రదర్శనలు, ఊరేగింపులకు ఎలాంటి నిబంధనలు లేవన్నారు.

అక్రమంగా తరలిస్తున్న వెదురు బొంగుల స్వాధీనం

గిద్దలూరు రూరల్: కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే రైలులో అక్రమంగా తరలిస్తున్న వెదురు బొంగులను గురువారం అటవీ శాఖ అధికారులు, ఆర్‌పీఎఫ్ సిబ్బంది కలిసి స్వాధీనం చేసుకున్నారు. దిగువమెట్ట నుంచి కొందరు అక్రమంగా వెదురు బొంగుల కట్టలను రైలు బోగీల్లో ప్రయాణికులకు ఇబ్బందికరంగా వేసుకుని తీసుకెళ్తుండగా అధికారులు గిద్దలూరు రైల్వే స్టేషన్‌లో స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వెదురు బొంగులను అటవీ శాఖ కార్యాలయానికి తరలించారు. ప్రయాణికులకు అసౌకర్యం కలిగించేలా ప్రవర్తించే ఇటువంటి చర్యలను అరికట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ఆర్‌పీఎఫ్ ఎస్సై పిచ్చిరెడ్డి తెలిపారు. దాడుల్లో అటవీశాఖ అధికారులు జమాల్, జె.శ్రీనివాసులు, ఆర్‌పీఎఫ్ సిబ్బంది శేషయ్య, మనిషా ఉన్నారు.

చెరువుకొమ్ముపాలెంలో అభివృద్ధి పనుల పరిశీలన



చెరువుకొమ్ముపాలెంలో నిర్మాణంలో ఉన్న రోడ్డు కొలతలను తీయిస్తున్న మేయర్ గంగాడ సుజాత

ఒంగోలు సబర్బన్: నగర మేయర్ గంగాడ సుజాత సొంత డివిజన్ 18లోని చెరువుకొమ్ముపాలెంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం పరిశీలించారు. ఈ మేరకు నర్సింగ్ కాలేజీ వెనుక రూ.80 లక్షలతో నిర్మిస్తున్న రెండు కిలో మీటర్ల రోడ్డును, చెరువు చుట్టూ నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. ఎన్‌క్యాప్ నిధులు రూ.40 లక్షలతో నిర్మిస్తున్నారు. అదేవిధంగా చెరువుకొమ్ముపాలెం సచివాలయంలో ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను కూడా పర్యవేక్షించారు. డీఏ పద్మజ, వైఎస్సార్ సీపీ నాయకులు సుతారం శ్రీనివాసులుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతం చేయండి



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ వైష్ణవి



మాట్లాడుతున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుందర్‌ప్రసాద్, కృష్ణారెడ్డి

ఒంగోలు రూరల్: వచ్చే నెల 3న జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుందర్‌ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా బూత్ లెవల్లో నియమించిన ఏఎన్ఎం, ఆశ, అంగన్‌వాడీ, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఏ విధంగా పోలియో చుక్కలు వేయాలో వివరించారు. హెచ్ఈవో కృష్ణారెడ్డి మాట్లాడారు. సూపర్‌వైజర్ ఎలిజబెత్, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీనివాసరావు, మాధవి, కార్యాలయ సిబ్బంది, భార్గవ్, మహేష్ పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతం చేయాలి

కొత్తపట్నం: ఈ నెల 3న జరుగనున్న పల్స్‌పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ వైష్ణవి, డాక్టర్ శివపార్వతి పిలుపునిచ్చారు. కొత్తపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. మెడికల్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

తాగునీటి సమస్య తీరుస్తున్న తాటిపర్తి



బోరును ప్రారంభిస్తున్న వెంకటరెడ్డి

పెద్దారవీడు: గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సమస్య తీరుస్తున్న ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఏపీ ఇరిగేషన్ డైరెక్టర్, ఎంపీపీ దుగ్గెంపుడి వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని ఎస్.కొత్తపల్లిలో నూతన బోరును ఆయన గురువారం ప్రారంభించారు. గ్రామంలో తాగునీటి సమస్య తీర్చేందుకు సర్పంచ్ వెన్నా సంజీవరాణి సొంత నిధులతో గతంలో బోరు వేశారు. తాగునీటి సమస్య తీర్చాలని వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజలు తాటిపర్తి చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన తాటిపర్తి చంద్రశేఖర్ వెంటనే బోరు మోటార్, ప్యానల్ బోర్డు, పైపులు, కేబుల్ ఇప్పించారు. సర్పంచ్ బోరు సామగ్రి బిగించి తాగునీటి సమస్య తీర్చారు. వైఎస్సార్ సీపీ మండల పార్టీ ఉపాధ్యక్షుడు తోకల ఆవులయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి వెన్నా శివకృష్ణారెడ్డి, ఇంజినీర్ అసిస్టెంట్ మురళీమోహన్‌రెడ్డి, వీపీ చిన్న, నాయకులు ఎస్.వెంకటరెడ్డి, టి. వెంకటరెడ్డి, టి.మల్లయ్య, డి.వెంకటరెడ్డి, వెన్నా రవిశేఖరరెడ్డి, ఎస్.శివప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు వేణుగోపాలస్వామి రథోత్సవం

తర్లుపాడు: తర్లుపాడులోని రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రథోత్సవానికి ఏర్పాట్లు పూర్తయినట్లు ఈఓ చెన్నకేశవరెడ్డి, ధర్మకర్త విజయభాస్కర్ తెలిపారు. సాయంత్రం 4 గంటలకు రథోత్సవం మొదలవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొలగట్ల భాస్కర్‌రెడ్డి, వాడెల కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కశ్శెట్టి జగన్‌బాబు ఆధ్వర్యంలో అన్నదానానికి ఏర్పాట్లు చేశారు. రథోత్సవం సందర్భంగా సీఐ, ఐదుగురు ఎస్సైలు, 80 మంది కానిస్టేబుళ్లు, స్పెషల్‌పార్టీ బృందంతో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పొదిలి సీఐ మల్లికార్జున్ తెలిపారు. ట్రాఫిక్‌ను పక్కకు మళ్లిస్తున్నట్లు చెప్పారు.